## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్తాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట మంగళవారం 13 మే 2025 పేజీలు : 7 వేల : 2.00


*మరోసారి ఉగ్రవాదానికి పాల్పడతామంటే చూస్తూ ఊరుకోం*

## ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోడీ




భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. భారత బలగాలకు నా సెల్యూట్. ఆపరేషన్ సింధూర్‌లో సాహసోపేతమైన ప్రదర్శన చేశారు. పాక్‌కు పీవోకేను వదలడం తప్ప గత్యంతరం లేదు అనే పరిస్థితికి తీసుకొచ్చారు. సైనికుల సాహస, పరాక్రమాలు దేశ మహిళలకు అంకితం. మన తల్లుల బొట్టు చెరిపితే ఏం జరుగుతుందో చూపించాం. ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాదంపై పోరుమొదలుపెట్టాం. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలు, శిబిరాలు ధ్వంసం చేశాం. మన సైన్యం అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించింది. ఉగ్రదాడి తర్వాత దేశం ఒక్కటిగా నిలిచింది. పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేశాం. ఉగ్రవాదులను భారత క్షిపణులు, డ్రోన్‌లు హతమార్చాయి. గ్లోబల్ టెర్రరిజానికి బహావల్పూర్ ఒక యూనివర్సిటీ. అలాంటి యూనివర్సిటీని కుప్పకూల్చాం. భారత్ చర్యలతో పాక్ నిరాశ, నిస్పృహల్లో కూరుకుపోయింది. దాదాపు 100 మంది కరుడుగట్టిన ఉగ్రవాదులను మట్టుబెట్టాం. భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తుంది. ఒకే ఒక్కదాడితో పాకిస్తాన్ బెంబేలెత్తిపోయింది.. ఉగ్రవాదులను అంతం చేయాల్సిన పాక్ మనపై ఎదురుదాడి చేసింది.. స్కూల్స్, ఆసుప్రతులు, గురుద్వార్‌లను టార్గెట్ చేసింది.. పాక్ ఏవిధంగా వ్యవహరించిందో ప్రపంచమంతా చూసింది. పాక్ మిస్సైల్స్ మన రక్షణ వ్యవస్థ ముందు తేలిపోయాయి. పాక్ మిస్సైల్స్ భారత్‌లోకి రాలేకపోయాయి. కానీ, మనం పాక్ గుండెల్లో బాంబులు పేల్చాం. పాకిస్తాన్‌లోని ఎయిర్‌బేస్‌లకు తీవ్రంగా నష్టం చేశాం. మన దాడితో పాకిస్తాన్ ఆత్మరక్షణలో పడింది. సాయం కోసం ప్రపంచదేశాలను ఆశ్రయించింది. దేశమే ప్రథమం అనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నాం. అణ్వాయుధాలను అడ్డుపెట్టుకొని మరోసారి ఉగ్రవాదానికి పాల్పడతామంటే చూస్తూ ఊరుకోం.ఉగ్రవాదం ఏ రోజుకైనా పాక్‌ను నాశనం చేస్తుంది.. ఉగ్రవాదాన్ని మట్టుబెడితేనే పాక్‌కు మనుగడ.. ఉగ్రవాదం, వాణిజ్యం కలిసి సాగలేవు.. నీళ్లు, రక్తం కలిసి ప్రవహించవు. మరోసారి పాకిస్తాన్ తోక జాడిస్తే పతనం ఖాయం. మా దెబ్బ ఎలా ఉంటుందో కనీసం మీ ఊహకు కూడా అందదు. ఇదే ఫైనల్ వార్నింగ్. మా సహనాన్ని పరీక్షించొద్దు అని పాకిస్తాన్‌కు ప్రధాని మోడీ తీవ్ర హెచ్చరిక చేశారు.

## ఎయిర్ పోర్టులు తిరిగి రీ ఓపెన్




భారత్, పాక్ మధ్య ఉద్రిక్తల తో కారణంతో మూసివేసిన ఎయిర్పోర్ట్ లను తిరిగి ప్రారంభించారు.రెండు దేశాలు కాల్పుల విరమణ ప్రకటించడంతో 32 ఎయిర్ పోర్టులను తిరిగి ఓపెన్ చేస్తున్నట్లు ప్రకటించింది.ప్రయాణికులు ఈ విషయాన్ని దృష్టి పెట్టుకుని.. విమానాల స్థితిని నేరుగా ఎయిర్ పోర్ట్ సంస్థలతో తనిఖీ చేసుకోవాలని.. అలాగే ఎప్పటికప్పుడు వారి వెబ్‌సైట్‌లను క్రమం తప్పకుండా చెక్ చేసుకోవాలని సూచించింది. 9న 24 ఎయిర్ పోర్టులను మూసివేస్తున్నట్లు ప్రకటించగా.. మరుసటి 32 ఎయిర్ పోర్టులను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు మే10న ప్రకటించారు.రీ ఓపెన్ అయిన 32 ఎయిర్ పోర్టులివే.. జైసల్మేర్, జామ్‌నగర్, జోధ్‌పూర్, అధంపూర్, అంబాలా, అవంతిపూర్, బతిండా, భుజ్, బికనీర్, హల్వారా, హిందన్, జమ్మూ, కాండ్లా, కాంగ్రా (గగ్గల్), కేశోడ్, కిషన్‌గఢ్, కులు మనాలి (భుంటార్), లేహ్, లూధియానా, ముంద్రా, నలియా, పఠాన్‌కోట్, పాటియాలా, పోర్బందర్, రాజ్‌కోట్ (హిరాసర్), సర్సావా, సిమ్లా, థోయిస్ , ఉత్తర్‌లై ఎయిర్ పోర్టులు తెరుచుకున్నాయి.ఇండిగో , స్పైస్‌జెట్‌తో సహా అనేక ప్రధాన విమానయాన సంస్థలు కూడా ఈ విమానాశ్రయాలలో తమ సేవలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ప్రకటించాయి.

*పేషెంట్ల ప్రాణాలు కాపాడటంలో కీలక పాత్రను పోషిస్తున్న నర్సులు*

## మంత్రి దామోదర రాజనర్సింహా



సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నర్సింగ్ ఆఫీసర్లకు ఒక ప్రకటనలో మంత్రి దామోదర రాజనర్సింహ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా, నర్సులే రోగులకు సేవలు అందిస్తున్నారని, కోట్ల మంది పేషెంట్ల ప్రాణాలు కాపాడటంలో కీలక పాత్రను పోషిస్తున్నారని మంత్రి కొనియాడారు. ప్రభుత్వ వైద్య రంగంలో నర్సింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రెండేండ్లలోనే 9 వేలకుపైగా పోస్టులను భర్తీ చేసి, ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నర్సులకు ఉద్యోగావకాశాలు కల్పించామని పేర్కొన్నారు. దేశ, విదేశాల్లో నర్సింగ్‌కు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, 16 ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలను ఇక్కడి యువతకు అందుబాటులోకి తీసుకొచ్చామని స్పష్టం చేశారు. గ్రామీణ యువతులను నర్సులుగా తీర్చిదిద్ది, దేశ విదేశాల్లో వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రభుత్వ నర్సింగ్ ఆఫీసర్లకు ప్రమోషన్లు ఇచ్చి, వారి ఆకాంక్షలను నెరవేర్చామని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులోనూ నర్సింగ్ ఆఫీసర్లకు అండగా ఉంటామని, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేందుకు ప్రయత్నిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ హాస్పిటళ్లకు వచ్చే పేషెంట్లకు సేవలు అందిస్తున్న నర్సులకు మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఎంతో మంది నర్సులు పేషెంట్లతో ప్రేమగా మాట్లాడి, వారికి మనో ధైర్యాన్ని కల్పిస్తున్నారని, అలాంటి నర్సులను మిగతా వారు కూడా ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రోగులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఒత్తిడి, బాధలో ఉంటారని, అలాంటి వారితో ఒక్కమాట ప్రేమగా మాట్లాడితే ఎంతో ఉపశమనం పొందుతారని మంత్రి గుర్తు చేశారు. నర్సుల పని ఒత్తిడిని పేషెంట్లు, వారి కుటుంబ సభ్యులు కూడా అర్థం చేసుకుని, వారికి సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.


## టీచర్లకు ఈ నెల13 నుంచి ట్రైనింగ్




తెలంగాణలో జిల్లాస్థాయిలో గవర్నమెంట్ టీచర్లకు ఈ నెల13 నుంచి ట్రైనింగ్ ప్రారంభం కానున్నది. హైస్కూల్ హెడ్మాస్టర్లు, టీచర్లకు మంగళవారం నుంచి 20 వరకు సబ్జెక్టులవారీగా శిక్షణ ఇస్తారు.ఎస్జీటీలకు మండలస్థాయిలో 20 నుంచి ట్రైనింగ్ ప్రారంభం కానున్నది. అయితే, జులై వరకు రిటైర్డ్ కానున్న టీచర్లకు మినహాయింపు ఇచ్చారు.2008 స్పెషల్ విద్యా వలంటీర్లు (ఎస్జీటీ) మండలస్థాయిలో ట్రైనింగ్?కు అటెండ్ కావాలని స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు ఆదేశాలిచ్చారు. హైస్కూళ్లలో ఇన్ చార్జి హెచ్ ఎంలుగా పనిచేస్తున్న వారంతా స్కూల్ అసిస్టెంట్ కేడర్ లోని ట్రైనింగ్ కు అటెండ్ కావాలని సూచించారు. ఈ నెల 31లోగా టీచర్ల ట్రైనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని డీఈవోలకు సూచించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA






| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

# చందుర్తిలో ఘనంగా గౌతమ బుద్ధుని జయంతి



**చందుర్తి మండలం మే 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** బుద్ధ పూర్ణిమ పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలోని గౌతమ బుద్ధుని విగ్రహం వద్ద చందుర్తి "జనతా గ్యారేజ్" ఆధ్వర్యంలో సోమవారం గౌతమ బుద్ధుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు...ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ సర్పంచ్ గొట్టే ప్రభాకర్ ,మాజీ ఎంపీటీసీ పులి రేణుక సత్యం గౌడ్,విగ్రహ దాత మోతే బాబు ( ఎన్నారై )ముఖ్య అతిథులుగా హాజరయ్యారు... గౌతమ బుద్ధుని విగ్రహానికి గ్రామపుర ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రపంచ మానవాళికి చక్కటి జీవన విధానాన్ని అందించిన గౌతమ బుద్ధుడు గొప్ప దర్శనీయకుడని కొనియాడారు.. గౌతమ బుద్ధుని బోధనలు ప్రపంచం మొత్తానికి ఆదర్శనీయమని అన్నారు.. అనంతరం విగ్రహ దాత మోతే బాబు ను శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ..జనతా గ్యారేజ్ యజమాని మహమ్మద్ అజ్జు, కత్తి తిరుపతి గౌడ్, గుగ్గిళ్ళ గంగాధర్ గౌడ్, పిట్టల బాబు,ఓరగంటి విజయ్, మహమ్మద్ జాకీర్, దీవకొండ ప్రవీణ్ రావు, అమృత తుల్య మధు, నక్క యాకూబ్, మేడిశెట్టి మధు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా దరఖాస్తులు పరిష్కరించాలి



**–ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్...**

**వేములవాడ , మే 12 (మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి)**

ప్రతి సోమవారం ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారి సమస్యలను సానుకూలంగా స్పందించారు. ప్రజావాణి ద్వారా వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు , మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో వైభవంగా గిరిప్రదక్షిణ



**మల్యాల. వే 12(మన వార్త ప్రతినిధి)**

పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం మల్యాల మండలం కొండగట్టులో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధానం ఉన్న కొండ చుట్టూ 28వ గిరిప్రదక్షిణను ఘనంగా నిర్వహించారు. చిలుకూరి బాలాజీ ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారాం ఆధ్వర్యంలో కొనసాగిన ఈ గిరిప్రదక్షిణలో మొదట కొండగట్టు దిగువ ప్రాంతాన ఉన్న ఆంజనేయ స్వామి వారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడినుండి గిరిప్రదక్షిణను ప్రారంభించారు. గిరిప్రదక్షణ చేస్తే సాక్షాత్తు ఆ ఆంజనేయ స్వామి చుట్టే ప్రదక్షణ చేసినట్టు అని, సకల పాపాలు తొలగిపోయి పుణ్యం లభిస్తుందని, సర్వ కార్యాలు సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ నేపథ్యంలో వేలాది మంది భక్తులు తరలివచ్చి కొండ చుట్టూ ప్రదక్షిణ చేస్తూ రామనామ స్మరణతో పులకించిపోయారు.

# కొండగట్టు ఆంజనేయుని భుజస్కందాలపై వానరం



**మల్యాల. మే 12(మన వార్త ప్రతినిధి)**

సాక్షాత్తు ఆంజనేయ స్వామియే తన భుజస్కందాలపై వానరాన్ని కూర్చోబెట్టుకున్నాడా అన్నట్లు ఉన్న ఈ దృశ్యం కొండగట్టు లోనిది. మల్యాల మండలం కొండగట్టు పైన పార్కింగ్ స్థలంలో ఉన్న హనుమాన్ విగ్రహంపై ఓ వానరం వచ్చి కూర్చుంది. సోమవారం పౌర్ణమి సందర్భంగా అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు ఆ విగ్రహానికి పూజలు చేస్తూ కొబ్బరికాయలు కొడుతుండటాన్ని ఆ వానరం తదేకంగా చూస్తూ అక్కడే ఉండిపోయింది. దీంతో అక్కడ ఉన్న భక్తులు ఆనందంతో ఆ దృశ్యాన్ని తమ సెల్ ఫోన్లో చిత్రీకరించుకున్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ రాష్ట ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి జన్మదిన వేడుకలు



**–లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ...**

**గజ్వేల్ వే 12( మన వార్త ప్రతినిధి జీ మురళి )**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ సోమవారం 4 వ సంవత్సరం 316 వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, లయన్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి రోజు ఉదయం అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుందని అందులో భాగంగా ఈ రోజు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కుమార్తె యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి జన్మదినం సందర్భంగా మైనార్టీ నాయకుడు సమీర్ సౌజన్యంతో అల్పాహారంతో పాటు బ్రెడ్ అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు అనంతరం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు మహమ్మద్ సమీర్ మాట్లాడుతూ గజ్వేల్ ముద్దు బిడ్డ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి రెడ్డి జన్మదినం సందర్భంగా నిరుపేదలకు అల్పాహారం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు అంక్షారెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిషత్తు లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని,ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మోహన్నగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, అజార్,నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి,భద్రయ్య,సురేష్, శ్రావణ్,అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధుడి బోధనలు అనుసరణీయం ı ఎమ్మెల్సీ యాదవరెడ్డి



**–శ్రీ పాండవ కృష్ణ ధ్యాన క్షేత్రంలో బుద్ధ పౌర్ణమి వేడుకలు..**

**గజ్వేల్ మే 12 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ధర్మారెడ్డి పల్లి, కోమటిబండ వద్ద గల శ్రీ పాండవ కృష్ణ ధ్యాన క్షేత్రంలో సోమవారం బుద్ధ పౌర్ణమి సందర్భంగా బుద్ధ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ అందరికీ బుద్ధ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు, బుద్ధుని బోధనలు అనుసరణీయం అని అన్నారు,ప్రతిఒక్కరు ధ్యానం పైన శ్రద్ధ వహించాలని,ధ్యానం వల్ల శక్తి,మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు,చక్కటి వాతావరణంలో కొలువైన శ్రీ పాండవ కృష్ణ ధ్యాన క్షేత్రం ఆహ్లాదకరంగా ఉందని, అన్నారు ధ్యాన క్షేత్రం నిర్వాహకులను అభినందించారు, అనంతరం ధ్యానక్షేత్రం స్థలదాతలు కర్నాల కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి,కుమారస్వామి,నర్సింలు,బాలరెడ్డి,రాజిరెడ్డి, టీచర్ సత్యనారాయణ,బ్రహ్మాచారి, వేణు , బాల కిషన్,ప్రశాంత్,కర్నాల కుటుంబ సభ్యులు, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ నిమ్మ రమేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ప్రవీణ్, మోహన్ బాబు,పిరమిడ్ మాస్టర్స్ ,తదితరులు పాల్గొన్నారు.

# కనులవిందుగా తథాగతుడి శోభయాత్ర

**జహీరాబాద్, మే 12 (మన వార్తా):** ప్రపంచ శాంతి దూత మహాత్మా గౌతమ బుద్ధుడి (జయంతి) 2569 వ వైశాఖ బుద్ధ పూర్ణిమ ను పురస్కరించుకుని బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జహీరాబాద్ శాఖ ఆధ్వర్యంలో శాంతి శోభయాత్ర నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం బూచనెల్లి గ్రామంలో నిర్మిస్తున్న బౌద్ధ విహార్ లో ప్రతిష్టించడానికి తీసుకువచ్చిన గౌతమ బుద్ధుడి విగ్రహంతో ఊరేగింపుగా వచ్చి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బూచనెల్లి బుద్ధవిహార్ వరకు శోభయత్రను నిర్వహించి, కర్ణాటక బీదర్ జిల్లా ఆణధూర్ బౌద్ధ విహార్ నుండి వచ్చిన ధమ్మపాల్ బంతోజీ ఆధ్వర్యంలో ధమ్మపద ప్రార్థన కార్యక్రమాన్ని నిర్వహించి గౌతమ బుద్ధుడి విగ్రహాన్ని ప్రతిష్టించారు. కార్యక్రమంలో తెలంగాణ బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సభ్యులు దశరథ్, సుభాష్, రాజ్ కుమార్, బక్కప్ప, నర్సింలు, శంకర్, మచ్చెందర్ బద్ధవిహార్ సభ్యులు, సమతా సైనిక్ సభ్యులు, జహీరాబాద్ నియోజకవర్గం బుద్దిస్టులు, అంబేద్కరిస్టులు, సామాజిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ జై సంవిధాన్ కాంగ్రెస్ నినాదం



**–ఎంపి సురేశ్ షేట్కర్...**

**జహీరాబాద్, మే 12 (మన వార్తా):** జై భీమ్ జై సంవిధాన్ కాంగ్రెస్ నినాదం అని జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేశ్ షెట్కార్ అన్నారు. జహీరాబాద్ మండలం బూచనెల్లి గ్రామం సారనాథ్ బుద్ధవిహార్ లో బుద్ధ విగ్రహం ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎంపి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూచనెల్లి గ్రామంలో బుద్ధ విహార్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇట్టి కార్యక్రమంలో తాను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గౌతమ బుద్ధుడు, ఆయన సూచించిన జీవన విధానం ఒక కులానికి, మతానికి పరిమితం కాదని, గౌతముడు అందరి వాడని అన్నారు. బుద్ధ విహార్ నిర్మాణానికి కృషి చేస్తున్న బుద్ధిష్ట్ సొసైటి సభ్యులను ఎంపి అభినందించారు. విహార్ సభ్యులు కోరినట్లుగా ప్రహరీ గోడ నిర్మాణానికి, విద్యుత్తు లైట్ల ఏర్పాటుకు తన సహకారం అందిస్తానని అన్నారు. బుద్ధవిహార్ తదుపరి అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధిష్ట్ సొసైటీ సభ్యులు దశరథ్, సుభాష్, బక్కప్ప, రాజ్ కుమార్, నర్సింలు, మచ్చెందెర్, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అశోక్ కుమార్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలి...



**–సంబంధిత అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను 56 స్వీకరించారు. అందులో కొన్ని ఇలా...గుండాల మండలం అంబాల గ్రామానికి చెందిన కందాల శాంతమ్మ దరఖాస్తు అందిస్తూ భర్త కృష్ణా రెడ్డి మృతి చెందారని , వికలాంగురాలు అయినందున 4 ఎకరాల 32 గుంటల భూమి తనకు తెలియకుండా ఇద్దరు కొడుకులు వాళ్ళ పేర్లపై మార్చుకున్నారని , ఇల్లు కూడా విక్రయించుకున్నారని , తనను చూడడం లేదని తన భూమి తనకు ఇప్పించాలని కోరారు. అలాగే భువనగిరి మండలం గౌస్ నగర్ కు చెందిన సి.హెచ్ మల్లారెడ్డి తన దరఖాస్తును అందిస్తూ సర్వే నెంబరు 144 , 147 లలో 17 ఎకరాల 26 గుంటల భూమి ఉందని ప్రక్కనే 148 సర్వేనెంబర్ లోని పల్లెర్ల మైసయ్య , యాదమ్మ , జంగం వెంకమ్మ , కందుకూరి జయమ్మ , వెల్వర్తి పోచమ్మ , నల్లెర్ల చంద్రయ్య లు తన భూమిని ఆక్రమిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎల్బీనగర్ కు చెందిన బాలమణి తన భర్త చనిపోయాడని రేషన్ కార్డులో తన కొడుకు పేరు చేర్చాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా హన్మపురం గ్రామానికి చెందిన ఎర్రబోయిన ఆండాలు భర్త పెద్ద నరసింహ పింఛన్ రావడం లేదని కూలి పనులపై ఆధారపడి జీవిస్తున్నామని దరఖాస్తు అందించారు. మోత్కూరు మండలం పొడిచెడు గ్రామానికి చెందిన మార్పాక స్వామి తనకు వారసత్వంగా వచ్చిన ఎకరం పావు భూమి ధరణిలో ఇతరుల పేరుపై నమోదయిందని తన పేరుపై చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ , జిల్లా పంచాయతీ శాఖ , సర్వే ల్యాండ్స్ , హౌసింగ్ , ఆర్.టి.సి , లేబర్ , విద్య శాఖ , ఇంటర్మీడియట్ , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలకు దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు , రాజీవ్ యువ వికాసం వంటి సంక్షేమ పథకాలను మండల స్పెషల్ అధికారులు గ్రామాలలో తిరిగి అర్హులైన లబ్ధిదారులను ప్రోత్సహించాలని , ఇండ్ల నిర్మాణం కోసం బేస్మెంట్ పూర్తి అయితే ప్రభుత్వం మీ తదుపరి కట్టుబడికి లక్ష రూపాయలు మీ అకౌంట్ లో జమ చేస్తుందని , ఆ తదుపరి 2 లక్షలు జమ చేస్తుందని తెలియజేసి ప్రతి ఒక్క పేద కుటుంబం ఇళ్ళు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని , రాజీవ్ యువ వికాస్ పథకం కింద 50 వేల నుండి నాలుగు లక్షల రూపాయల వరకు రుణాలు పొందేందుకు అవకాశం ఉన్నందున అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు అయ్యేలా బ్యాంక్ అధికారులను ఒప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జడ్పీ సీఈఓ శోభా రాణి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కానుగంటి పద్మ నరసింహారెడ్డిలు ఆదర్శ దంపతులు...



**-ఇదే తరహాలో పలువురు దాతలు స్ఫూర్తినందుకొని ముందుకు రావాలి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఉన్న ఊరు కన్న తల్లి లాంటిది అంటారు ఆ రుణం తీర్చు కునేందుకు అందరికీ అవకాశం రాదు అవకాశం వచ్చిన వినియోగించుకోవడంలో ముందుకు వచ్చినవారు బహు కొద్ది మంది ఉంటారు. అందులో కానుగంటి నరసింహారెడ్డి పద్మ దంపతులు ముందంజలో నిలిచారు. తమ వంతు సమాజానికి సేవ చేయాలనే విశాల దృక్పథంతో రాజుపేట మండలం రఘునాధ పురం గ్రామానికి చెందిన కానుగంటి నరసింహారెడ్డి పద్మ దంపతులు సోమవారం కలెక్టర్ కార్యాలయానికి వచ్చి కలెక్టర్ హనుమంతరావును స్వయంగా కలిసి తమ వంతు బాధ్యతగా సమాజానికి సేవ చేయడానికి ముందుకు వచ్చామని ప్రభుత్వ స్థలాన్ని కేటాయించ గలిగితే హాస్పిటల్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వృద్ధ దంపతులిద్దరిని సన్మానిస్తూ సమాజ సేవ చేసేందుకు ముందుకు రావడం గర్వకారణంగా ఉందని , తప్పనిసరిగా సహకారం అందించగలమని ఇదే రీతిలో పలువురు దాతలు స్ఫూర్తినందుకొని ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## చిన్నతనంలోనే బీర్ల శివమణిది విశాల దృక్పథం



**-తల్లి అనితను కొడుకు శివమణిని సన్మానించి అభినందించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఇటీవల ఇండియా , పాకిస్తాన్ ల మధ్య యుద్ధం జరుగుతుండడంతో భారత సైన్యానికి తన వంతు కర్తవ్యం గా లక్ష రూపాయల విరాళాన్ని తన తల్లి (ప్రభుత్వ విప్ శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య సతీమణి) అనితతో కలిసి కుమారుడు శివమణి వెళ్లి స్వయంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు అందజేశారు.సోమవారం రోజున కలెక్టరేట్ కు విచ్చేసి తాను దాచుకున్న సొమ్మును మాత్రమే తనవంతు కర్తవ్యం గా సైనికులకు విరాళంగా జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఇంత చిన్న తనంలోనే ఇంతటి ఔదార్యాన్ని కనబరిచిన శివమణి భవిష్యత్తులో మరింత ప్రయోజకుడు కావాలని , ఎన్నో సమాజ హితం కోరే కార్యక్రమాలు చేపట్టాలని తాను మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా శివమణితో శివమణి మాతృమూర్తి అయిన ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీమణిని కలెక్టర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు బలరాం తదితరులు పాల్గొన్నారు.

## వెంకటగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య దంపతులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వేంకట పురం గ్రామంలో స్వయంభువుగా కొలువుదీరి ఉన్న శ్రీ వెంకటగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణ తంతులలో భాగంగా కన్యాదానం , జీలకర్ర బెల్లం , మంగళ్య ధారణ వంటి తంతులను వీక్షించారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రభుత్వ విప్పు దంపతులకు ప్రత్యేక ఆశీర్వచనం చేయగా ఆలయ నిర్వహకులు శాలువాలు కప్పి స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి , తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ , నాయకులు కార్యకర్తలు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**చిన్న శంకరంపేటమే 12(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

విద్య వైద్యానికి ప్రాధాన్యమిస్తూ సుమారు 25 ఎకరాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను సుమారు 200 కోట్ల రూపాయలు నిధులతో నిర్మించడం జరుగుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు, చిన్న శంకరంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 17 మంది లబ్ధిదారులకు షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి, చెక్కులను మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం లో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ చేతుల మీద అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో జరగని అభివృద్ధిని కేవలం సంవత్సరంలోనే చేసి చూపించడం జరిగిందని, మాటలలో కాకుండా అభివృద్ధి అనేది చేతలలో చేసి చూపిస్తామని ఆయన తెలిపారు, రాబోయే రోజుల్లో విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాలని ఉద్దేశంతో విద్య వైద్యానికి ప్రాధాన్యమిస్తూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మన్నన్, డిఎస్పి వెంకటరెడ్డి, సిఐ వెంకట్ రాజా గౌడ్, జంగారై సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు శివకుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోపాల్ రెడ్డి, రాజు రెడ్డి, చిరంజీవి, రమేష్ గౌడ్, ప్రభాకర్, నర్సింలు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులందరిని అక్షరాస్యులుగా చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలి




**-సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లా వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరా రెడ్డి సంబంధిత అధికారులతో సోమవారం రోజున సమీక్షించారు. నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖలో మహిళల అక్షరాస్యత కూడా పెరగాలన్నారు.నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక పరంగా కృషి చేయాలన్నారు. ముందుగా ట్యూటర్లను ఏర్పాటు చేయ వలసిన అవసరం ఉందన్నారు.తద్వారా జిల్లా స్థాయిలోనూ మండల స్థాయిలోనూ గ్రామస్థాయిలోనూ కమిటీలు ఏర్పాటు చేసి ట్యూటర్ల చే శిక్షణ ఇప్పించాలని అంచలంచలుగా నిరక్షరాస్యతను రూపుమాపాలని తెలియజేశారు. జిల్లాలో సుమారు 99 వేల మంది నిరక్షరాస్యులు ఉన్నట్టు నివేదిక ఉన్నందున 21 వేల మంది అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలన్నారు. ఉల్లాస్ యాప్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని ఎన్ఐసిపి కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా పంచాయతీ అధికారి సునంద , వయోజన విద్య ఉపసంచాలకులు మమత , విద్యాశాఖ అధికారి సత్యనారాయణ , ఉల్లాస్ జిల్లా సభ్యులు కృష్ణారెడ్డి , రెడ్ క్రాస్ సభ్యులు బాలాజీ , డిపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

## అక్కారంలో ఘనంగా హనుమాన్ మండల పూజ



**-హనుమాన్ స్వాములకు మహా ప్రసాదం అందజేత..**

**గజ్వేల్ మే 12( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో సోమవారం మల్లప్ప పుష్పలత దంపతుల కుమారుడు పృథ్వి కుమార్ హనుమాన్ స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ మండల పూజ నిర్వహించి రుద్రాభిషేకం, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి, హనుమాన్ స్వాములకు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ హనుమాన్ స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని హనుమాన్ మాల ధారణ శ్రేష్ఠమని హనుమాన్ మాలధారణ వల్ల కోరిన కోరికలు నెరవేడుతాయని ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలు కలుగుతాయని అన్నారు, అక్కారం గ్రామంలో మల్లప్ప పుష్పలత దంపతుల కుమారుడు పృథ్వి కుమార్ స్వామి మండల పూజా కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి హనుమాన్ స్వాములకు తీర్థ ప్రసాదాలు మహా అన్నప్రసాదం అందజేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణ తోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు

## రక్తదానం చేసిన గజ్వేల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బైరం రమేష్



**గజ్వేల్ మే 12 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి జన్మదినం సందర్భంగా గజ్వేల్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరం లో రక్తదానం చేసిన గజ్వేల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బైరం రమేష్ అనంతరం బైరం రమేష్ మాట్లాడుతూ యూత్ ఐకాన్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి జన్మదినం సందర్భంగా గజ్వేల్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అందులో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని రక్తదాన శిబిరం లో పాల్గొని రక్తదానం చేయడం జరిగిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ కోసం శ్రమిస్తూ అందరి అభిమానం సంపాదించి కాంగ్రెస్ అధినాయకత్వం మెచ్చిన కాంగ్రెస్ యువ నాయకురాలు అంక్షారెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిషత్తు లో ఇంకా మరెన్నో పదవులు స్వీకరించాలని కోరుకుంటూ ఆంక్షరెడ్డి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షుడు అజార్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి మండల టాపర్ రాజేశ్వరినీ సన్మానించిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్

**చిన్న శంకరంపేట మే 12 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండలం మడూర్ జిల్లా ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యను అభ్యసించిన రాజేశ్వరి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 6 మార్కులకు గాను 570 మార్కులు సాధించింది, రైతు కుటుంబంలో జన్మించిన రాజేశ్వరి పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించి మండల టాపర్గా నిలవడంతో ఆమెను మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ శాలువా మెమెంటో తో ఘనంగా సన్మానించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానంలో ఉండాలని, ప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బాగా పనిచేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు రాజేశ్వరి మంచి ఉన్నత స్థానంలో ఉంటూ పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పుష్పవేని, తహసిల్దార్ మన్నన్, తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్నేషనల్ అర్సుల దినోత్సవం ఘనంగా నిర్వహించిన



**-రాందేవ్ రావ్ ఆనువత్రి యాజమాన్యం....**

**కూకట్పల్లి మే12,(మన వార్త ప్రతినిధి)**

ప్రపంచ నర్సుల దినోత్సవం సందర్భంగా రాందేవరావ్ ఆసుపత్రిలో ఇంటర్నేషనల్ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణ విభాగంలో నర్సుల పాత్ర అత్యంత కీలకమైనది. నర్సులు అందించే సేవలు దైవీకమైనవి. అందువల్ల నర్సింగ్ వృత్తిని నోబెల్ ప్రొఫెషన్ అంటారు. ఈ నర్సులను సత్కరించడం అంటే దేవుడిని సత్కరించడంతో సమానం. ఇలాంటి విషయాల్లో రాందేవరావ్ ఆసుపత్రి ఎప్పుడు ముందుంటుంది. గత 17 సంవత్సరాలుగా ఇంటర్నేషనల్ నర్సింగ్ దినోత్సవాన్ని అత్యంత ఉన్నతంగా, వైభవంగా జరుపుతున్నాము. ఈ కార్యక్రమానికి శ్రీమతి లక్ష్మీ కమలాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, హార్టికల్చర్ మరియు రేఖ తెరపి గ్రాండ్ మాస్టర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చారు. రాందేవరావ్ ఆసుపత్రిలోని నర్సులు అందరు కూడా ఒక ఫ్లోరెన్స్ నైటింగేల్, ఒక మదర్ థెరిస్సా, ఒక సిస్టర్ నిర్మల ను ఆదర్శంగా తీసుకొని నర్సులు వాళ్ల అడుగుజాడల్లో నడవాలని మెడికల్ డైరెక్టర్ డా. కమలాకర్ అన్నారు. మన భారతీయ సాంప్రదాయం ప్రకారం పెద్దల్ని గౌరవించడం అనేది ఒక ఆచారం. అందులో భాగంగా విశ్రాంతి నర్సులైన సిస్టర్స్ రాహేల్, కమల చార్లెస్, సరస్వతి, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ అర్చన మొరే ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ ప్లెడ్జ్ ను రాందేవ్ అసిస్టెంట్ నర్సింగ్ సువరింటెండెంట్ పి.శోభ రాణి అందరితో విజయవంతంగా చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నర్సులను, శివానంద రిహాబిలిటేషన్ నర్సులను, కుముదుని దేవి నర్సింగ్ కాలేజ్ సిబ్బందిని, విద్యార్థినిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఆసుపత్రి డాక్టర్లు, స్పెషల్ డాక్టర్లు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఆసుపత్రి సీఈవో యోబు తెలిపారు.


# ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం




**గజ్వేల్ మే 12 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన లో సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఘనంగా నర్సుల దినోత్సవం నిర్వహించి నర్సులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.ఎం.వో .డాక్టర్ రాము హాజరై మాట్లాడుతూ నర్సుల సేవలు చాలా ప్రధానమైనవని రోగులకు ఒక తల్లిగా ఒక చెల్లిగా ఒక అక్కగా ,రోగిని చీదరించుకోకుండా, వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, నిస్వార్ధ సేవతో ఆప్త మిత్రులుగా సేవలందించుటలోఆదర్శప్రాయులనిఅన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల, డాక్టర్ అనిత, డీజిఓ సూర్య ప్రకాష్, అనస్థీషియా నర్సింగ్ సూపర్డెంట్ స్వరూప రాణి, సువర్ణ ఫార్మసిస్ట్ శ్రీనివాస చారి, మోహన్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్ మహారాజ్, భాను, హెడ్ నర్సెస్ విజయలక్ష్మి, నిర్మల, జగదాంబ, వకుళాదేవి, నర్సింగ్ ఆఫీసర్స్ రాజేశ్వరి స్వాతి, శారద ,శశికళ, షాహిన్, రాజేష్,మేరి పుష్పలతా, నజీర్. ల్యాబ్ టెక్నీషియన్ శ్రీలత, జోసఫ్, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, ఎక్స్ టెక్నీషియన్ జావీద్, వైద్య సిబ్బంది, పారామెడికల్ స్టాఫ్ శానిటేషన్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యం పోయడం మానాలి





**గజ్వేల్ మే 12 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
రోడ్ల పై ధాన్యం కుప్పలు ఉండడం వల్ల ప్రమాదాలు జరిగి ఎంతో మంది చనిపోతున్నారని, సాధ్యమైనంత వరకు రైతులు రోడ్ల పై ధాన్యం పోయారాదని గజ్వేల్ సిఐ బి సైదా సూచించారు సోమవారం గజ్వేల్ సిఐ సైదా మీడియాతో మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు, మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక కొంతమంది గాయాలపాలు కావడం, ప్రమాదం జరిగి చనిపోతున్నారని, బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దన్నారు. రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు అవి తగిలి చనిపోవడం జరుగుతుందని, ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి రైతుకు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని సూచించారు ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# అధికారుల బ్యాంకు బాట..జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**
రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించాలని గొప్ప సంకల్ప బలంతో రాజీవ్ యువ వికాసానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం తో ఈ పథకానికి బలాన్ని చేకూర్చాలని జిల్లా యంత్రాంగం సన్నద్ధమయింది. అనుకున్నదే తడవుగా రాజీవ్ యువ వికాస పథకం అమలు చేయడమే లక్ష్యంలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులను పరిశీలన చేస్తూ అర్హులను ఎంపిక చేస్తూ వారికి రుణాల అందించాలని జీవన ప్రగతి పెంచాలని ఆర్థికంగా బలోపేతం చేయాలని మండల ప్రత్యేక అధికారుల కు బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా కలెక్టర్ సోమవారం సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో సమీక్షించి రాజీవ్ యువ వికాస లక్ష్యాలను సాధించాలన్నారు.బ్యాంకుల ధృవీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు అంతేకాకుండా ఎల్‌డీఎం కె. శివరామకృష్ణ తో కలిసి భువనగిరి ఎస్‌బీఐ స్టేషన్ రోడ్ బ్రాంచ్‌ను ఆకస్మికంగా సందర్శించారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తులపై బ్యాంకర్ల ధృవీకరణ పురోగతిని పరిశీలించారు. బ్రాంచ్ మేనేజర్ అశోక్ సాయిని ధృవీకరణ ప్రక్రియను అత్యవసర ప్రాతిపదికన త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే , ఎస్‌బీఐ ప్రాంతీయ కార్యాలయానికి కూడా అన్ని శాఖలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. అంతకుముందు కలెక్టర్ బ్యాంకర్లు , ఎంపీడీవోలు , మండల ప్రత్యేక అధికారులుమరియు మున్సిపల్ కమిషనర్లతో జూమ్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అధికారులు , బ్యాంక్ శాఖలను సందర్శించి , దరఖాస్తుదారుల క్రెడిట్ నివేదికలను ధృవీకరించడంలో బ్యాంకులకు అవసరమైన సిబ్బందిని ఇవ్వాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి జన్మదిన వేడుకలు



**గజ్వేల్ మే 12 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం గజ్వేల్ లో యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షుడు అజార్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అంక్షరెడ్డి జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు, ప్రభుత్వ దవాఖాన లో అరటి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు అనంతరం పీవీ నరసింహారావు బ్లెడ్ బ్యాంక్ లో యూత్ కాంగ్రెస్ శ్రేణులు రక్త దానం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షుడు అజార్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి పుట్టిన రోజు ఒక పండుగ రోజు అని కాంగ్రెస్ పార్టీ కోసం శ్రమిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కూతురు అంక్షరెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు ఉడే%శీ% శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్,బైరం రమేష్, దయ్యాల యాదగిరి, అరుణ్, శ్రవణ్,యూత్ కాంగ్రెస్ నాయకులు, వెంకట్ , ప్రమోద్, జకీర్,క్రాంతి , కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# తూకంలో మోసం చేస్తే సహించేది లేదు



**చేగుంట మే 12 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
చేగుంట మండలం మక్క రాజుపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవకతవకలు జరిగినట్లు రైతులు ఆరోపించడంతో స్థానిక తహసిల్దార్ శ్రీకాంత్ విచారణ చేపట్టారు, అనంతరం తహసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ సుమారు 500 క్వింటాళ్ల దాన్యంలో కిలోకు రెండు నుంచి మూడు కిలోల చొప్పున అవకతవకలు జరిగినట్లు విచారణలో తేలడం జరిగిందని, రైతులు ఎవరు కూడా ఆందోళన చెందకూడదని పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపించి రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడ అవకతవకలు జరిగిన సహించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు,

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత..




**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్..**
**ఇల్లంతకుంట మే 12 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలోని తిప్పాపూర్ గ్రామ శివారులో బిక్కవాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.వివరాల ప్రకారం తిప్పాపూర్ గ్రామ శివారులో బిక్కవాగు లో నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని పక్క సమాచారంతో సోమవారం ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పోలీస్ సిబ్బందితో అక్కడికి వెళ్ళగానే ట్రాక్టర్ వద్ద నుండి తిప్పాపూర్ గ్రామానికి చెందిన బెజ్జంకి శ్రీహరి పోలీస్ వారిని చూసి అక్కడినుండి పారిపోగా ఇసుకతో కూడిన ట్రాక్టర్ ను స్వాధీన పరుచుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.ప్రస్తుతం బెజ్జంకి శ్రీహరి అనే నిందితుడు పరారీలో ఉన్నాడని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వరిధాన్యం తరలించేందుకు ట్రాక్టర్లకు అనుమతి ఇవ్వాలి



**-బీజేపీ మానకొండూర్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి..**
**ఇల్లంతకుంట మే 12 (మన వార్త ప్రతినిధి):**
వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడికక్కడే పేరుకుపోయి మిల్లులకు తరలించడంలో అధికారులు,ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఇటీవల రహీంఖాన్ పేట గ్రామంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు సమస్య విన్నవించిన ఇప్పటి వరకు ఎలాంటి పరిష్కారం చూపలేదని బీజేపీ మానకొండూర్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ మరో పది రోజుల్లో రోహిణి కార్తె ప్రారంభం అవుతుందని రైతులు నార్లు పోసుకునే టైం వచ్చిన యాసంగి పంట ఇంకా కల్లాల్లోనే ఉందని అన్నారు.లారీలు రాక,ట్రాక్టర్లలో ధాన్యం బస్తాలు మిల్లులకు తరలించడానికి అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో ఎక్కడికక్కడే ధాన్యం పెరుకుపోయిందన్నారు.వర్షం కురిస్తే ధాన్యం మొలకెత్తే ప్రమాదం ఉందని అధికారులు.స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని ధాన్యం తరలించడానికి ట్రాక్టర్లకు అనుమతి ఇప్పించాలని ధాన్యం తరలించడంలో నిర్లక్ష్యం చేస్తే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ఘనంగా కొండగట్టు 28వ గిరిప్రదక్షిణ




**కొడిమ్యాల. మే 12 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**
జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు 28వ గిరిప్రదక్షిణ సోమవారం ఘనంగా జరిగింది .చిలుకూరి బాలాజీ దేవస్థానం శివాలయ అర్చకులు సురేష్ ఆత్మరా%శీ% మహారాజ్ ఆధ్వర్యంలో ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ జరుగుతుంది. సురేష్ ఆత్మరాం మహారాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గిరిప్రదక్షిణలో పాల్గొంటున్నారని, ఈరోజు దాదాపు 6000 మంది గిరి ప్రదక్షిణ లో పాల్గొన్నారనీ, శుభ ఫలితాలు కలుగుతాయని అన్నారు. దాదాపు 6 కిలోమీటర్లు పాదయాత్ర ద్వారా భక్తులు, హనుమాన్ స్వాములు గిరి ప్రదీక్షిణ అనంతరం అంజన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ గిరీ ప్రదక్షిణ కార్యక్రమంలో కొడిమ్యాల,మల్యాల మండలంలోని హనుమాన్ స్వాములు, జగిత్యాల జిల్లా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన హనుమాన్ స్వాములు, భక్తులు, మహిళలు, యువకులు, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల వినియోగంపై అవగాహన అవసరం..




**-సంబంధిత శాఖలు అప్రమత్తం అవ్వాలి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**
సోమవారం రోజున కలెక్టర్ కార్యాలయంలో భూగర్భ జల శాఖ అధికారి జ్యోతి కుమార్ ఆధ్వర్యంలో సంబంధిత శాఖలకు అదనపు కలెక్టర్ వీరారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూగర్భ జలాల తీరును సంబంధిత శాఖ అధికారి వివరించారు. సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నీటి వినియోగంపై అవగాహన అవసరమని భూగర్భ జలాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వృధా చేయరాదన్నారు. అలాగే వినియోగించుకున్న నీటిని ఇంకింప చేసేందుకు సోక్ పిట్ల నిర్మాణం తక్షణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బోర్ వేసేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. వాల్టా చట్టాన్ని కఠిన తరం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫిడెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొదటి సామాజిక విప్లవకారుడు గౌతమ బుద్ధుడు



**జహీరాబాద్, మే 12 (మన వార్తా):** మానవ సమాజంలో మొట్ట మొదటి సామాజిక విప్లవ కారుడు మహాత్మా గౌతమ బుద్ధుడని విశ్రాంత ఐఏఎస్ అధికారి విజయకుమార్ అన్నారు. జహీరాబాద్ మండలం బూచనెల్లి గ్రామం సారనాథ్ బుద్ధ విహార్ లో తెలంగాణ బుద్ధిస్ట్ సొసైటి ఆఫ్ ఇండియా జహీరాబాద్ శాఖ ఆధ్వర్యంలో బౌద్ధ విగ్రహం ప్రతిష్ఠాపన కార్యక్రమానికి విజయకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువులకు ఉన్న ధర్మం, మనుషులకు ఎందుకు లేదని ఆలోచించిన బుద్దుడు, సమాజంలో మనుషుల మధ్య ఉన్న అసమానతల ను ప్రశ్నించారని అన్నారు. మనుషులంతా సమానమే అని, మతం ఆచారం పేరుతో తోటి మనిషిని ఆంటారని వాడిగా చూడడం తగదన్నారు. సమానత్వం కొరకు, వివక్ష విముక్తి కొరకు అంబేద్కర్ మతం మారారని విజయ్ కుమార్ అన్నారు. అత్యధిక కోరికలతో మనిషి దుఃఖ జీవితం గడుపుతున్నాడని, కోరిక దుఃఖానికి మూలమని, శోధన చేసి సిద్ధార్థుడు జ్ఞానం కలిగిన వ్యక్తిగా బుద్దుడి గా పిలువ బడుతున్నాడని అన్నారు. కథనం లేకుండా ఏ విషయం జరగదని బౌద్ధ మార్గం నిజానికి దగ్గరగా ఉంటుందని పేర్కొన్నారు. మనిషి బానిస విముక్తి కి చదువు ఒక్కటే మార్గమని సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపి సురేశ్ షేట్కార్, బుద్ధిష్ట్ సొసైటి సభ్యులు, సమతా సైనిక్ సభ్యులు, అంబేద్కర్ అభిమానులు, వివిధ గ్రామాల నుండి మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి



**-ప్రజావాణి ఫిర్యాదులు 53...**
**-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) జి.సంపత్ రావు...**

**ములుగు మే 12 మనవార్త**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. సంపత్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్ సంపత్ రావు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 53 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 16,గృహ నిర్మాణ శాఖకు 08, పెన్షన్ 02, ఇతర శాఖలకు సంబంధించినవి 27 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీచేసిపరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం



**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 26 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్...**

**ఇల్లంతకుంట మే 12 (మన వార్త ప్రతినిధి):**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్.బి.గితే ఐపీఎస్ తెలిపారు. సోమవారం రోజున నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని,పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి,వినతులు,ఫిర్యాదులు స్వీకరించి,అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## సాయిబాబా ఆలయంలో పల్లకి సేవ ,అన్నప్రసాదం



**కొడిమ్యాల. మే 12 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

కొడిమ్యాల మండల కేంద్రంలో ని సాయిబాబా ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు మధ్యాహ్న హారతి పల్లకి సేవ నిర్వహించారు అనంతరం 500 మందికి మందపెల్లి రామానుజం, సరిత కరీంనగర్ గార్లు అన్న ప్రసాదం చేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాద్యులు గుండేటి రమేష్, ఏనుగు ఆదిరెడ్డి ,ఎల్లం శ్రీనివాస్ ,అగంత%శీ% మోహన్, పూజారి నాగరాజు శ్రీనివాస్, గ్రామస్తులు రాచకొండ చంద్రమోహన్, కొత్తూరు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ములుగు నియోజకవర్గ కన్వీనర్ గా గుండాల రఘు నియామకం



**ములుగు మే 12 మనవార్త**

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ములుగు జిల్లా నియోజకవర్గ కన్వీనర్ గా ములుగు మండలం కాశిందేవపేట గ్రామానికి చెందిన గుండాల రఘును నియమించడం జరిగింది. ఆదివారం రోజున హైదరాబాదులో జరిగిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 33 జిల్లాల నియోజకవర్గ కన్వీనర్ల ఎంపిక కోసం హైదరాబాదులోని స్వర్ణలోక్ కాంప్లెక్స్ లో పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సమావేశ ప్రాంగణంలో 33 జిల్లాల నియోజకవర్గాల కన్వీనర్లు ఎంపిక కోసం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షుడు సి హెచ్ అవిలయ్య అధ్యక్షతన వ్యవస్థాపక అధ్యక్షులు జేబీ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని 33 జిల్లాల నియోజకవర్గ కన్వీనర్ల కు నియామక పత్రాలు అందజేసి వారిని గ్రామాలలో అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేసి మండల కమిటీలను ఎంపిక చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాల అభ్యున్నతి కోసం ఈ కమిటీలు నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కన్వీనర్ గా గుండాల రఘు ను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. నాకు రాష్ట్ర కమిటీ ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు వ్యవస్థాపక అధ్యక్షులు జేబీ రాజు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అవిలయ్య,ప్రధాన కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిద్దెపాక ఎల్లయ్య,ములుగు జిల్లా అధ్యక్షుడు నక్క బిక్షపతికి,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దికొండ కాంతారావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నుండి అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు జనగాం రవీందర్,దులగొండ సాంబశివరావు గంగిలి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు గత 30 సంవత్సరలుగా కృషి చేస్తున్న సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ




**హసన్ పర్తి మే12(మనవార్త ప్రతినిధి)**:పర్యావరణ సంరక్షణ గతి విధి ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణ అనే(పిఎస్ ఆర్ గ్లోబల్)సంస్థ వారు పర్యావరణ అవగాహనపై ఏప్రిల్ 22,2025 ప్రపంచ ధరిత్రీ దినోత్సవం రోజు సోల్ అండ్ ఎన్విరాన్మెంట్ పై జరిగిన జాతీయస్థాయి వెబ్ సెమినార్లో 8 మంది ప్రొఫెసర్ మరియు ఐఏఎస్ ఆఫీసర్ పాల్గొన్న సెమినార్లో 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ పర్యావరణం పై ప్రసంగించడం జరిగినది అందుకుగాను పార్టిసిపేషన్ సర్టిఫికెట్ పర్యావరణ ప్రేమికుడు హనుమకొండ డిస్ట్రిక్ రెవెన్యూ ఆఫీసర్ వై వి గణేష్ చేతుల మీదుగా తేదీ 12 మే 2025 రోజు హనుమకొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరిగినది ఈ సందర్భంగా ఆకుతోట శాంతారామ్ కర్ణని డిఆర్ఓ అభినందిస్తూ ఇప్పుడు ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక వాతావరణ సమస్యలకు పరిష్కారం పర్యావరణాన్ని కాపాడుకోవడమేనని అందుకు మీరు చేస్తున్న కృషికి ఈ పర్యావరణ అవార్డు దర్పణం అని పేర్కొన్నారు ఆకుతోటశాంతరాం కర్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు చెట్లు నాటడం సంరక్షించడం మట్టి వినాయక విగ్రహాల తయారీ ఇతర కార్యక్రమాల ద్వారా చేస్తున్న కృషికి వ్యక్తిగతంగా సుమారు 50 అవార్డులు వచ్చినవని ఈ అవార్డు మరింత స్ఫూర్తిదాయకంగా పర్యావరణ కార్యక్రమాలను నిర్వహణకు తోడ్పడుతుందని మా సుజాత విద్యా నికేతన్ పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా అనేక పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందుకు గాను పాఠశాలకు సుమారు 60 వేల అవార్డులు. బహుమతులు రావడం జరిగినదని ఇద్దరు రాష్ట్రపతులు ఇద్దరు గవర్నర్లు ఐదుగురు కేంద్ర మంత్రులు ఒక్క ముఖ్యమంత్రులు రాష్ట్ర మంత్రులు అధికారులు స్వచ్ఛంద సంస్థల నుండి అవార్డులు స్వీకరించినామని తెలిపినారు ఇకముందు కూడా పర్యావరణ పరిరక్షణకు మా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ కృషి చేస్తామని తెలిపినారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు ఆకుతోట శాంతారామ్ కర్ణని సత్కరించడం జరిగినది.

## ఘనంగా బీరప్ప జాతర ఉత్సవాలు ఉత్సవాలకు హాజరైన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత



**చిన్న శంకరంపేట మే 12 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండలం దరిపల్లి గ్రామంలో శ్రీ బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవ ఉత్సవాల్లో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేసి వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని బహుకరించారు, ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరుగుతుందని గతంలో 10 సంవత్సరాలలో ముఖ్యమంత్రిగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి ఒక్కసారి కూడా ఏడుపాయల దేవాలయానికి రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోపే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడుపాయల దుర్గామాతను దర్శించుకొని దేవాలయాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు, యాదవ సంఘం ఆధ్వర్యంలో వీరప్ప జాతర ఉత్సవాలు ఇంత ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని స్వామివారి కృపా కటాక్షాలు ఈ ప్రాంత ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజల అందరిపై ఉండాలని ఆయన స్వామివారిని కోరుకున్నాడు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, గోపాల్ రెడ్డి,రాజు రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, చిరంజీవి, రమేష్ గౌడ్, పాండు, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు,


## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్ శ్రీకాంత్



**చేగుంట మే 12 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

చేగుంట మండలంలోని పలు గ్రామాలలో ఐకెపి, ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక తాసిల్దార్ శ్రీకాంత్ పరిశీలించారు ధాన్యం తోకం చేస్తున్న కాండాలను ఆయన పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు, మండలంలో మొత్తం 26 దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని సుమారు 25 వేల క్వింటాళ్ల సన్నధాన్యం 1 లక్ష క్వింటాళ్ల దొడ్డు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు మెదక్ జిల్లాలోనే అత్యధికంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 3300 మంది రైతుల నుండి ధాన్యం సేకరించడం జరిగిందని, ఇప్పటివరకు 2600 మంది రైతుల సంబంధించిన డబ్బులు బ్యాంకులో రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు, మిగిలిన రైతుల సంబంధించిన డబ్బులు కూడా త్వరలో వారి ఖాతాలోకి బదిలీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు, మండలంలో రుక్మాపూర్, చేగుంట, పిట్లతండా, గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా దాన్యం సేకరణ పూర్తి చేసి కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకాంత్, డిప్యూటీ తాసిల్దార్ స్వప్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జయభారత్ రెడ్డి, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పిఎసిఎస్ సీఈవోలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దమ్మ కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



**రామాయంపేటమే 12:- (మన వార్త ప్రతినిధి నరేందర్)**

మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గోల్పర్తి గ్రామంలో శ్రీ పెద్దమ్మ దేవాలయ 8వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు పెద్దమ్మ పెద్ధిరాజుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షలతో ఈ ప్రాంత ప్రజలంతా కూడా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారికి మొక్కుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దేవాలయాలు ఎంతగానో అభివృద్ధి చెందిన జరుగుతుందని ఆయన అన్నారు,అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి సుప్రభాత రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్,వినయ్ సాగర్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించి చంపుతామని బెదిరించిన కేసులో

## ఐదుగురికి 02 సం.జైలు శిక్షతో,ఒక్కొక్కరికి 6000 రూ.జరిమానా

**ఇల్లంతకుంట మే 12 (మన వార్త ప్రతినిధి):**

ఒక వ్యక్తి యొక్క ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించి వారి యొక్క ప్రహరీ గోడ కూలగొట్టి తిట్టి చంపుతామని బెదిరించిన కేసులో ఐదుగురు వ్యక్తులకు రెండు సంవత్సరాల కఠిన కారగల శిక్షతోపాటు ఒక్కొక్కరికి 6000 రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ స్థాయి న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ తెలిపినారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూసిరిసిల్ల పట్టణం చంద్రంపేట గ్రామానికి చెందిన అరుణ ఇంటి నెంబర్ 2-97 లో ఇల్లు కలదు. అరుణ ఇంటి చుట్టూ కాళీ ప్రదేశం ఉన్నందున గ్రామ పంచాయతీ వారి అనుమతితో ప్రహరీ గోడను నిర్మించుకోగా ఎర్ర మల్లేశం అనే వ్యక్తి తన భూమిలో ప్రహరీ గోడను కట్టినారు అని ఎర్ర రాజవ్వ,ఎర్ర సుజాత,ఎడవల్లి మల్లవ్వ,జింక దేవావ్వ,ఎర్ర మల్లేశం వారితో కుమ్మక్కై తేదీ. 28.3.2018 రోజున పగలు ఒకటిన్నర గంటలకు అరుణ ఇంటికి వద్దలేనిది చూసి ఇంటి వెనక ప్రహరీ గోడను కూలగొట్టగా అది చూసిన చూసి కర్రె కర్రె పోచవ్వ వచ్చి అరుణకు చెప్పగా అరుణ పోచవ్వ వెళ్ళి ఎందుకు గోడ కూలగొట్టుతున్నారని అడగగా పై వారు అరుణ మరియు పోచవ్వ ను తిట్టుకుంటూ గడ్డపారతో పొడిచి గాయపరచుటకు ప్రయత్నించినారు ఇట్టి సంఘటన చూసి నర్మేట లక్ష్మణ్,రగుడు లక్ష్మణ్ వచ్చి వారి నుండి కాపాడగా పై ఐదుగురు ఎప్పటికైనా చంపుతామని బెదిరించినారని సిరిసిల్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి విచారణ అధికారి కేసు నమోదు చేసి విచారణ అనంతరం ఎండి లియాకతలి కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేసినారు.సి.ఎం.ఎస్ శ్రావణ యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేష్ 11 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టినారు ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలుమల్ల సందీప్ వాదించగా కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ఏ.ప్రవీణ్ నేరస్తులు ఆయన రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి 6000 రూపాయల జరిమానా విధించడం జరిగిందని సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ తెలిపారు.

## పర్వతాపూర్ గ్రామంలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఘన సన్మానం




**రామాయంపేట మే 12 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

మెదక్ జిల్లా రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామంలో ఈరోజు 2024-25 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు గ్రామానికి చెందిన యువ నాయకులు కాముని సంతోష్ అభినందన కార్యక్రమం నిర్వహించి వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామాయంపేట సిఐ వెంకట రాజాగౌడ్, ఎస్ఐ బాలరాజ్ లు హాజరై విద్యార్థులకు అభినందనలు తెలిపి విద్యార్థులకు భవిష్యత్తు గురించి వివరించడం జరిగింది విద్యార్థులు ముందు ముందు మంచి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు,ఈ సందర్భంగా కాముని సంతోష్ మాట్లాడుతూ పదవ తరగతి పాసైన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. అలాగే గ్రామానికి సంబంధించిన విద్యార్థులకు విద్యాపరంగా ఏ అవసరం ఉన్న అందుబాటులో ఉంటానని మీరందరు కూడా మంచి విద్యను అభ్యసించి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు బోయిని రంజిత్, కాముని శ్యామ్ కుమార్,తుపాకుల మహేష్,డప్పు భాను గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీరప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



**-చిన్న శంకరంపేట...**
**మే 12 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండలం దారిపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన బీరప్ప దేవాలయ జాతర ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు, యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు దేవాలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువా ఘనంగా సన్మానించారు, అనంతరం ఆమె మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, గ్రామాలలో దేవాలయాలు నిర్మిస్తే ప్రజల్లో భక్తి భావన పెరుగుతుందని ఆమె తెలిపారు, స్వామివారి కృపా కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని, రైతుల కళ్ళల్లో సంతోషం ఉండాలని ఆమె స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు, అనంతరం ఆమె జాతరలో బొమ్మలు కొనుగోలు చేసి సందడి చేశారు,ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధిరామిరెడ్డి, మహిపాల్ రెడ్డి, లింగారెడ్డి, లక్ష్మారెడ్డి, పాండు యాదవ్, పడాల శ్రీనివాస్, మంచాల లక్ష్మణ్, రమేష్, లాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు

## బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు బయలుదేరిన నేతకానీ కుల సంఘం నాయకులు



**ఏటూరునాగారం మే 12 మనవార్త**

తెలంగాణా రాష్ట్ర నేతకానీ కుల హక్కుల సంఘం పిలుపు మేరకు ములుగు జిల్లా నేతకాని సంఘం అధ్యక్షులు జాడి రాంబాబు ఆధ్వర్యంలో కన్నాయిగూడెం,ఏటూరునాగారం,మంగపేట మండలల నుండి సోమవారం రోజున మంచిర్యాల జిల్లా చాకేపల్లి మండలం గ్రామం బెల్లంపల్లి నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి బయలుదేరడం జరిగింది. వెళ్లిన వారిలో నేతకానీ కులసంఘం జాతీయ సహాయ కార్యదర్శి సునార్కని నారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమ్మరి చంద్రబాబు,జాడి బొజారావ్,ములుగు జిల్లా ఉపాధ్యక్షులు పూసల నరసింహారావు,జిల్లా నాయకులు గౌరవ అధ్యక్షులు కొండగొర్ల పోషాలు,బసారి హరికృష్ణ,నేతకానీ కుల సంఘం కన్నాయిగూడెం మండల అధ్యక్షులు( ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్) సునార్కని రాంబాబు,భీమ్ సైనిక జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకట్,కన్నాయిగూడెం మండల ఉపాధ్యక్షులు కావిరి రాంబాబు,మండల నాయకులు చెన్నూరి సాంబయ్య,గోమస్ నరసింహారావు,రాష్ట్ర యూత్ నాయకులు సునార్కని సాంబశివ,గట్టు నర్సింహులు, సునార్కని సురేందర్,కుమ్మరి కుమార్,జాడి నరేష్,జనగాం సంతోష్ దుర్గారావు తదితరులు వెళ్లారు.

## కార్మిక ,కర్షక మే 20 సమ్మెను విజయవంతం చేద్దాం




**లేబర్ కోడులు రద్దు చేయాలి...**
**-ఉద్యోగ భద్రత కల్పించాలి...**
**-కనిష వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి...**

**మల్కాజ్గిరి జిల్లా మే 12 మన వార్త** జిల్లా ప్రతినిధి అంతోని :మల్కాజిగిరి జిహెచ్ఎంసి పరిధిలో మూడు గుండ్ల వద్ద మే 20 తారీకు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సమ్మె పోస్టర్లు విడుదల చేస్తూ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ. శతాబ్ది కాలం నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి, కొన్నింటిని రద్దుచేసి యజమానులు అనుకూలంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం లోని ఎన్ డి ఎ ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతు. మే 20న జరిగే సమ్మెలో మల్కాజిగిరి మున్సిపల్ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగ సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ మాట్లాడుతూ. ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించడం,సంఘం పెట్టుకొని సంఘటితంగా పోరాడే రాజ్యాంగపు హక్కును కాదనడం తదితర అనేక కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మే 20న జరిగే దేశవ్యాప్త కార్మిక కర్షక జాతీయ సమ్మెలో జిహెచ్ఎంసి కార్మికులు జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ వద్ద ధర్నా లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వాల విధానాల వల్ల కార్మికులకు రైతులకు ప్రజలకు నష్టం కలిగిస్తే ఉద్యమించడమే మార్గం తప్ప మరొకటి లేదని తెలిపారు. లక్షల కోట్ల రూపాయలు బడా పెట్టుబడిదారులకు పారిశ్రకవేత్తలకు రునమాఫీలు ప్రకటిస్తున్న ప్రభుత్వాలు మున్సిపల్ కార్మికులు ప్రజలకు అందిస్తున్న సేవలను మర్చిపోతున్నారు , అందుకే కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కార్మిక కర్షక సమ్మెతో నైనా ప్రభుత్వాలు దిగివచ్చి కార్మికులను కట్టు బాని సత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని కార్మిక హక్కులను కాపాడాలని కోరారు. కెవిపిఎస్ నాయకుడు గంటి లక్ష్మణ్,మల్కాజిగిరి మున్సిపల్ యూనియన్ కార్యదర్శి నాగ రాజు, వెంకన్న, భూపతి, మహేష్, అంజమ్మ, అనురాధ,శాంతా,రేణుక,తదితరులు పాల్గొన్నారు.

## బంధన్ హాస్పిటల్ ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఏ.అప్పయ్య



**హనుమకొండ మే12(మనవార్త ప్రతినిధి ):హన్మకొండ**

సోమవారం వివిధ వాట్సాప్ మీడియా గ్రూపులలో రంగ సాయి పేటకు చెందిన మహేందర్ రావు బంధన్ హాస్పిటల్ లో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందాడని వార్త చూసి డిఎంహెచ్వో డాక్టర్ ఏ.అప్పయ్య సోమవారం రోజు బంధన్ హాస్పిటల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న రికార్డులను తనిఖీ చేసి అలాగే డాక్టర్ల ద్వారా వివరాలు తెలుసుకోవడం జరిగింది. సంబంధిత కేష్ షీట్ ను స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ తీసుకు వెళ్లడం జరిగిందన్నారు.

డాక్టర్లు తెలియజేసిన వివరాల ప్రకారం మహేందర్ రావు సెప్టెంబర్ 2024లో బైపాస్ సర్జరీ అలాగే వాల్వ్ రీప్లేస్మెంట్ కూడా చేయడం జరిగిందని నిన్న11/5/2025 ఉదయం 11.55 కి శ్వాస సమస్య ,ఆయాసం,కడుపునొప్పితో బాధపడుతూ వారు ఆస్పత్రికి రావడం జరిగిందని అతన్ని జనరల్ ఫిజీషియన్ పరీక్షించి అతని ఆరోగ్య స్థితిని వారి బంధువులకు తెలియజేయడం జరిగిందని,వారి బలవంతం మీదనే పరిస్థితిని తెలియజేసి అతనికి చికిత్స ప్రారంభించడం జరిగిందని,ఏఎంసి విభాగంలో అతనికి చికిత్స ప్రారంభించి మధ్యాహ్నం కూడా అతని యొక్క ఆరోగ్య సితిని వీడియో కాల్ ద్వారా వారి బంధువులకు వివరించడం జరిగిందని సంబంధిత ఆసుపత్రి డాక్టర్లు తెలియజేయడం జరిగిందన్నారు. కార్డియాలజిస్ట్ కూడా అతన్ని పరీక్షించడం జరిగిందన్నారు. ఇదే సమస్యలతో 7/5/25 రోజు కూడా అతను నగరంలోని రెండు ప్రైవేట్ ఆస్పత్రిలకు వెళ్లడం జరిగిందని అతని పరిస్థితి గమనించి అత్యవసరంగా చికిత్స అందించాల్సి ఉందని అడ్మిట్ కావాలన్నా కూడా అడ్మిట్ కాకుండా చెప్పకుండా వెళ్ళిపోయారు అన్నారు. ఏం సి నుండి ఐసీయూకు మార్చి చికిత్స అందించిన మహేందర్ రావు 12/5/2025 ఉదయం చనిపోవడం జరిగిందని అన్నారు. రోగి బంధువులు మరియు కేసిట్ అందుబాటులో లేకపోవడం వల్ల పూర్తి చికిత్స వివరాలు తెలియాల్సి ఉందన్నారు గతంలో కూడా ఇలాంటి సంఘటన జరిగిందని,ఎలాంటి అశ్రద్ధ చేయకుండా రోగులకు చికిత్స అందించాలని లేదంటే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని డాక్టర్ అప్పయ్య ఆసుపత్రి యాజమాన్యం మును మందలించారు.

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం



-ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..

**హనుమకొండ మే12(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పాల్గొని వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన వినతులను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను ప్రజలు అందించిన వినతులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వినతులను అందించేందుకు వచ్చిన ప్రజలు కలెక్టర్ కు విన్నవించగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలియజేశారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 95 వినతులను ప్రజలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్లు వై వి గణేష్, మేన శ్రీను, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్ మన్నన్



**చిన్న శంకరంపేట మే 12 మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండలంలోని మడూర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు, మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి కాంటను పరిశీలించారు, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు, ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన నిర్వాహకులకు సూచించారు, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను ట్యాబ్ లో వెంటనే నమోదు చేసి రైతులకు త్వరగా డబ్బులు వచ్చే విధంగా చూడాలని ఆయన తెలిపారు.

## సీపీని మర్యాదపూర్వకంగా కలసిన నూతన ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి




**హనుమకొండ మే 12(మనవార్త ప్రతినిధి)**:కాజీపేట డివిజన్ నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన పింగిలి ప్రశాంత్ రెడ్డి సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలను అందజేశారు. నీతి, నిజాయితీలతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవాలందిస్తూ, పోలీస్ శాఖకు పేరు ప్రతిష్టలు తీసుకరావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నూతన ఏ సిపిలకు సూచించారు.

## శివాలయంలో 108 లీటర్ల ఆవుపాలతో అభిషేకం



**జమ్మికుంట, మే 12( మన వార్త ప్రతినిధి):**

భారత సైనికులకు మద్దతుగా మరియు క్షేమార్థం కొరకు జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం( బొమ్మల గుడి )శివాలయం లో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో 108 లీటర్ల ఆవు పాలు మరియు 108 కొబ్బరికాయల తో ఆలయ అర్చకులు వేణుగోపాల్ శర్మ మంత్రోచ్చారణ తో పరమేశ్వరునికి భక్తులు విశేష అభిషేకం చేశారు. అభిషేకంతోటు కోటి జపము మహా మృత్యుంజయ జపము ఆచరించారు.శివనామ స్మరణతో ఆలయం మారుమోగింది. ఈ సందర్భంగా సేవాసమితి మాట్లాడుతూ భారతదేశం అంటేనే శాంతిని సౌభ్రాతృత్వాన్ని కోరుకుంటుంది. అలాంటి శాంతి కలిగిన దేశ ప్రజలను,సైనికులను ఉగ్రవాదులు చంపటం బాధాకరమని అన్నారు. ఇది యుద్ధం కాదని ధర్మం కోసం దేశ గౌరవం కోసం పోరాటమని మన ఐక్యత దేశభక్తి ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు.పాకిస్థాన్ కు భారతదేశం అంటే ఏమిటో చూపించే సమయం వచ్చిందని అన్నారు.వీర మరణం పొందిన సైనికులకు,ఉగ్రవాదుల చేతిలో మరణించిన ప్రజలకు శాంతి చేకూరాలని,యుద్ధంలో భారత సైనికులకు మనోధైర్యం కలగాలని సైనికులకు మద్దతుగా వారి క్షేమం కోసం వారిపై పరమశివుని ఆశీషులు ఉండాలని కోరుకుంటూ శివునికి అభిషేకం చేశామని తెలిపారు.ఈ కార్యక్రమములో అన్నపూర్ణ సేవాసమితి సభ్యులు, భవాని భజన మండలి,పురప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకం చేసి మొక్కులు తీర్చుకున్నారు.తదనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో పక్కా ఇళ్ళను కూలగొట్టే పనిలో ఉన్నారు



మల్కాజ్గిరి జిల్లా మే 12 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సమస్యలు నిర్లక్ష్యం చేసి, హైడ్రా పేరుతో పక్కా ఇళ్ళను కూలగొట్టే పనిలో ఉన్నారు.మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ. 1965లో అల్వాల్లో ఏర్పడిన కాలనీని,పాత కాలానీ నుండి ఇళ్లను కూలగొట్టే ప్రయత్నం చేస్తూ, గుడులకు కూడా నోటీసులు ఇచ్చారు. ఆనాడు ఇక్కడ జనావాసాలకు ఆస్కారం లేదు.అప్పుడు ఇల్లు కట్టుకున్నరు.ఒక తరం త్యాగం చేస్తే రెండో తరం ఇల్లు కట్టుకుంది మూడో తరం చదువుకుంటోంది. బాలాజీ నగర్ అరుందతి నగర్ లో ఇలా ఉంది పరిస్థితి.కూకట్ పల్లిలో నల్లచెరువులో బుచ్చమ్మ అనే మహిళ చనిపోయింది.ప్రజల జీవనంలో మంచి మార్పు వస్తదని ముఖ్యమంత్రిని చేస్తే మేం ఎవరు చెప్పినా వినను నాకు నేను నిర్ణయం తీసుకుంటానంటున్నడు.హైడ్రా పేరుతో పక్కా ఇల్లు కూలగొట్టుడే అడ్డమొచ్చిన వాళ్లను బుల్డోజర్ల తో తొక్కవలసిందే అన్నట్లుగా స్టేట్ మెంట్ ఇస్తున్నడు.ఇంటెలిజన్స్ వ్యవస్థ అయినా ఇక్కడి ప్రజల పరిస్థితి చెప్తుంటరు కదా అయినా ఎందుకు వినడం లేదని ప్రశ్నించడం జరిగింది.ఎవరు చెప్పినా విననివారిని నాయకుడు అనరు సైకో అంటరు. ఆయనకు ఆయనే చెప్పుకుంటున్నరు.క్రాక్ అనిఇలానే నల్లచెరువులో హైడ్రాతో ఇల్లు కూలగొట్టినప్పుడు బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. ప్రజలు కంటిమీద కునుకు లేకుండా బాధపడ్తుంటే ఆత్మహత్యచేసుకుంటుంటే నవ్వేవాళ్లను సైకో అంటరు.కోర్టుల్లో అడ్వకేట్లు వాదిస్తరు. అంతిమ న్యాయ నిర్ణేత జడ్జిగారిది ఉంటది.ప్రజా స్వామ్యంలో ఏ పార్టీ కర్తవ్యం ఆ పార్టీకి ఉంటది.ఆయా పార్టీల ఎజెండా ఆయా పార్టీలకు ఉంటది కాని అంతిమంగా న్యాయ నిర్ణేతలు ప్రజలే ఉంటరు.చైతన్యపురి, పణిగిరి కాలనీ 50 సంవత్సరాల చరిత్ర కలిగిన కాలనీలు. అక్కడ ఆనాడు బాజప్తా లే అవుట్ లు చేస్తే కొనుక్కుని కట్టుకున్న ఇండ్లవి.మూసీ సుందరీకరణ చేస్తమని చెప్పిన్రు. చైతన్యపురిలో విలువైన భూమి కాబట్టి ఇక్కడైతేనే కొన్ని మాల్స్ కట్టొచ్చు పైసలొస్తయని ఇక్కడ ఇండ్లు కూలగొట్టడానికి వచ్చిన్రు.నేను ఆనాడు ఏ పై అధికారితో మాట్లాడినా కూడా కూలగొట్టడం లేదని, ఆక్రమించుకోవడం లేదని చెప్పిన్రు. అక్కడ మూసీ నది చివరకు ఉండే కిరాయికి ఉండే వాళ్లతో దొంగ స్టేట్ మెంట్లు ఇప్పించారు.చివరికి దీనికి వ్యతిరేకంగా ఇందిరా పార్క్ వేదికగా బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ధర్నా చేపట్టడం జరిగింది.గత 5-10 ఏళ్ల క్రితం నిర్మించినఇండ్లను, కట్టడాలను కూల గొట్టమని హైడ్రా ప్రకటించింది.మళ్లీ బాచుపల్లి ప్రగతి నగర్ లో 5-7 అంతస్థుల భవనాలను కూల గొడుతామని నోటీసులిచ్చారని అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు ఆర్తనాదాలు పెట్టారు.నేను ఆరు బడ్జెట్ లు ప్రవేశపెట్టిన మాజీ ఆర్థిక మంత్రిని సంవత్సరానికి రూ.5 వేలు కూడా అదనంగా ఖర్చుపెట్టే ఆస్కారం లేదని రేవంత్ రెడ్డికి చెప్పిన.6 గ్యారంటీలు,66 హామీలు, 420 పనులకుఅనేక రకాలుగా అబద్ధాలు ఆడిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని 15 నెలల పాలనలోనే ప్రజలకు అర్థమైంది.ధీన్ దయాళ్ నగర్, దత్తాత్రేయ నగర్, వాజ్ పేయి నగర్ ఇవన్నీ బిజెపి కూడులేని, గూడులేని వాళ్లకు ఆదుకున్న పార్టీ బిజెపి అని అన్నారు.

## ఆదివారం లభ్యమైన గుర్తు తెలియని మృత దేహం ఆచూకీ లభ్యం



**నార్సింగి,మే 12 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నార్సింగి మండలంలోని నర్సంపల్లి శివారులో అటవీ ప్రాంతంలో ఆదివారం లభ్యమైన గుర్తు తెలియని వ్యక్తి శవం ఆచూకీ లభించింది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లా ఉలవపాడు మండలం చాగల్లు గ్రామానికి చెందిన తుళ్ళూరు యానాది చేగుంట మండలంలో మేస్త్రి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత మార్చి 23 న తన ఇంట్లో శుభ కార్యం ఉండడం తో తన తండ్రి అయిన తుళ్ళూరు వెంకయ్య తండ్రి పెద్ద యానాది ను తన స్వగ్రామం నుంచి చెగుంట లోని గృహానికి తీసుకుని వచ్చాడు. అనంతరం మార్చి 24 న వెంకయ్య తప్పిపోయాడు. వెంకయ్య కు అనారోగ్యం వల్ల మతిస్థిమితం సరిగ్గా లేక ఎవ్వరినీ గుర్తు పట్టకపోవడం, ఏది గుర్తు ఉండకపోవడం జరిగేదనీ తప్పిపోయిన వెంకయ్య కోసం చాలా చోట్ల వెతికినా అతని ఆచూకీ లభించలేదనీ ఆదివారం నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృత దేహం లభ్యమైన విషయం తెలుసుకుని, మృత దేహం వద్ద లభ్యమైన ఆధారాలతో తుళ్ళూరు యానాది మృత దేహం తప్పిపోయిన తన తండ్రి వెంకయ్య దేనని గుర్తించి స్థానిక ఎస్ఐ తో సంప్రదించారు. ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ వివరాలను సేకరించి మృతి దేహాన్ని యానాది కి అప్పగించారు.

## కుల మతాలకి అతీతంగా దేశ రక్షణకై కట్టుబడి ఉండాలి




-సీఐ వరంగంటి రవి..

**జమ్మికుంట, మే 12( మన వార్త ప్రతినిధి):**

కుల మతాలకి అతీతంగా దేశ రక్షణకై అందరూ కట్టుబడి ఉండాలని పట్టణ సీఐ వరంగంటి రవి సూచించారు.జమ్మికుంట పట్టణ పోలిస్ స్టేషన్లో సీఐ వరంగంటి రవి శాంతి కమిటీ సమావేశం నిర్వహించినారు. ఇందులో భాగంగా ప్రస్తుతం మన దేశంలో జరుగుతున్న సంఘటనలకు సంబంధించి కుల మతాలకి అతీతంగా అందరూ దేశ రక్షణకై కట్టుబడి ఉండాలని సూచించారు. ఎలాంటి ప్రోద్బలాలకి గురవ్వకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని మరియు వాటిని సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని సూచించారు.ఈ కార్యక్రమములో హిందూ, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం



**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, మే12 మనవార్త.**

తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలోని స్వయంభు వెంకటగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సోమవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం కళ్యాణోత్సవంలో భాగంగా అమ్మవారిని, స్వామివారిని ఎదురుకోలు కార్యక్రమాన్ని నిర్వహించి కళ్యాణ మండపానికి తీసుకొని వచ్చి వేద బ్రాహ్మణులు వేద మంత్రోచరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి భక్తులు ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం శ్రీ రామ భక్త భజన మండలి మల్లాపురం, శ్రీ శివరామకృష్ణ భజన మండలి వేల్పు పల్లి వారిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రథోత్సవం,స్వామి వారి సేవ, ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వంశ పారంపర్య పూజారి రమాకాంత్ శర్మ, దేవాలయ కమిటీ సభ్యులు కల్లూరి వాసుదేవ రెడ్డి, గుంటి మహేష్ యాదవ్, కల్లూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి,వెంకట నరసింహారెడ్డి, వేముల దశరథ, పల్లెపాటి కరుణాకర్, చంద్రహాస్, కొండపాక మహేష్,రాగుల శ్రీను, కర్రె రాజ్ కుమార్,ఉపేందర్, కరుణాకర్, చిలువేరు రవి,చిన్న నరసింహారెడ్డి,ఆరుట్ల ఉదయ్ రెడ్డి, అన్నదాతలు కల్లూరి జగన్మోహన్ రెడ్డి, కల్లూరి సతీష్ రెడ్డి, గ్రామస్తులు,అలాగే కల్యాణోత్సవంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్య దంపతులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నలు పాల్గొని స్వామివారికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి యాదగిరిగుట్ట దేవస్థానం వారు సమర్పించిన తలంబ్రాలు, పట్టు వస్త్రాలు, పూలదండలను అందజేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుధ గాని హరి శంకర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, మాజీ ఎంపీపీలు బోరెడ్డి రామ్ రెడ్డి, బబ్బురి రవీంద్రనాథ్ గౌడ్, పడాల శ్రీనివాస్,నాయకులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,ఏశ బోయిన రాజయ్య,డాక్టర్ అంబటి చెన్నకిష్టయ్య, పాల్గొన్నారు.